నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES




సింగరాజుపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## విజయం ఖాయం.. మెజార్టీయే లక్ష్యం

- బీఆర్ఎస్‌కు అండగా సబ్బండవర్గాలు.. సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి
- సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అడగాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కొలుకొండ, సింగరాజుపల్లిలో పార్టీ శ్రేణులతో సమీక్ష

8లో

- కాంగ్రెస్‌లో రగులుతున్న అసమ్మతి జ్వాల
- బరిలోనే ఉంటానని ప్రకటించిన జంగా
- పరకాలలోనూ శాంతించని ఇనగాల
- పాలకుర్తిలో సీనియర్ల గరంగరం
- వర్ధన్నపేటలో పట్టువీడని నమిండ్ల

2

## హస్తంలో ఆరని మంటలు



అసమ్మతి జ్వాలలతో కాంగ్రెస్ ఇంకా అట్టుడుకుతున్నది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పార్టీ పరిస్థితి ఆగమైంది. కష్టపడ్డ వారికి అవకాశం రాలేదనే ఆవేదనతో పలువురు పార్టీని వీడుతుండగా, మరికొందరు తమ దారి తాము చూసుకుంటామని చెబుతుండడం అధిష్టానానికి తలనొప్పిగా మారింది. పార్టీ పెద్దలు ఎంత బుజ్జగించినా 'స సేమిరా' అంటూ అసంతృప్త నేతలు గరంగరంగానే ఉంటున్నారు. వారం ముందు పార్టీలో చేరి అభ్యర్థులుగా మారితే తమ పరిస్థితి ఏం కావాలని మండిపడుతున్నారు. ఇటు అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల వెంట తిరగలేక.. అటు తమ 'నేత'కు టికెట్ రాక కార్యకర్తలు అయోమయంలో పడ్డారు.

- వరంగల్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



పెంబర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## యువతకు ఉపాధి కల్పిస్తాం

- జనగామకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం
- అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- కాంగ్రెస్, బీజేపీ నేతల మాయమాటలు నమ్మొద్దు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఊరూరా ఘన స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు

6లో



రామన్నగూడెంలో మాట్లాడుతున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ప్రజలు ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తా
- అవినీతి కాంగ్రెస్‌కు, మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఆత్మీయ సమ్మేళనాల్లో స్టేషన్‌ఘన్‌పూర్.. ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

8

## మోసం చేసిన బీజేపీ, కాంగ్రెస్

- ఎన్నికలప్పుడు వచ్చే వారికే టికెట్లు
- ఆరేళ్లు రెండు పార్టీలకు సేవ చేసినా గుర్తింపు లేదు
- బీజేపీకి రాజీనామా చేసిన రాష్ట్ర నేత మాదాసు వెంకటేశ్
- బీఆర్ఎస్‌లో చేరేందుకు సన్నాహాలు ?

7లో

- అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం
- ఉదయం 11 గంటల నుంచి ప్రారంభం
- 10 వరకు తుది గడువు, 13న పరిశీలన
- 15న ఉపసంహరణ
- 30న పోలింగ్, వచ్చే నెల 3న ఓట్ల లెక్కింపు

2

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండడంతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతోపాటు అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాల స్వీకరణకు సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో మూడు శాసనసభ స్థానాలుండగా, జనగామ సెగ్మెంట్ నామినేషన్లను స్థానిక ఆర్డీవో కార్యాలయంలో, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి సెగ్మెంట్ల నామినేషన్లను అక్కడి తహసీల్దార్ కార్యాలయాల్లో స్వీకరించేలా ఏర్పాట్లు చేశారు. పతి రోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 10 వరకు స్వీకరణ, 13వ తేదీన పరిశీలన, 15న ఉపసంహరణ, అనంతరం బరిలో ఉండే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు ప్రకటించనున్నారు. 30వ తేదీన పోలింగ్ నిర్వహించి, డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు.

- జనగామ, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)

## నేడే నోటిఫికేషన్





జనగామ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ల స్వీకరించేందుకు సిద్ధంగా ఆర్డీవో కార్యాలయం